కార్యకర్తలే టీడీపీకి బలం

– ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నీతి నిజాయితీ స్వచ్ఛతకు ఎన్టీఆర్ నిలు వెత్తు నిదర్శనమని, 40 ఏళ్ల టీడీపీ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడు కులను ఎదిరించి నిలబడిందంటే కార్యకర్తలు, నాయకులే కారణమని అని గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. స్థానిక మారుతీ నగర్‌లో టీడీపీ నాయకులు సింగిశెట్టి వీరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని పెమ్మసాని చంద్ర శేఖర్ ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం టిడిపి జెండా ఆవిష్కరణ చేశారు. విలేకరులతో పెమ్మసాని మాట్లాడుతూ కార్య కర్తలను ఆదుకో వడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గల్లా మాధవి, మహమ్మద్ నసీర్ అహ్మద్, టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, టీడీపీ సీనియర్ బీసీ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య, మాజీ కార్పొరేటర్ ముత్తినేని రాజేష్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని తదితరులు పాల్గొన్నారు.

అవయవ తొలగింపు రహిత సమాజమే లక్ష్యం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జాతీయ వాస్కులర్ డే సందర్భంగా అవయవ తొలగింపు నివారణ, రక్తనాళ (వాస్కులర్) ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించటం కోసం వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియా(వీఎస్ఐ) ఆదివారం గుంటూరులో వాకథాన్‌ను నిర్వహించింది. స్థానిక ఎన్‌టీఆర్ స్టేడియం వద్ద జరిగిన ఈ వాకథాన్‌లో 500 మందికిపైగా నగర వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వాస్కులర్ అండ్ ఎండో వాస్కులర్ సర్జన్ డాక్టర్ విజయ్ విష్ణుమొలకల మాట్లాడుతూ భారతదేశంలో డయాబెటిక్ మహమ్మారి తీవ్రతరం అవుతోందని, ఇది అవయవ తొలగింపు ముప్పును పెంచుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు సమృద్ధిగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోవడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం రక్తనాళాల ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.

సౌజన్యకు డాక్టరేట్

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగ పరిశోధకురాలు పి.సౌజన్యకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసిందని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ప్రొఫెసర్ బి.హరిబాబు పర్యవేక్షణలో 'ఇమిడేబోలియం అయానిక్ ద్రవాలు మరియు ఎంచుకున్న సేంద్రియ ద్రావకాల మధ్య పరమాణం పరస్పర చర్యలపై అధ్యయనం' అనే అంశంపై పరిశోధనా గ్రంథం సమర్పించినందుకు గాను పీహెచ్‌డీ(డాక్టరేట్) డిగ్రీని ప్రధానం చేయడం జరిగిందని అన్నారు.

స్నేహ బంధమే పునాది

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏ బందానికైనా స్నేహ బంధమే పునాది అని, దానికి ఎల్లలు ఉండవని విద్యావేత్త ఇ.చంద్రయ్య అన్నారు. ఉపదవస్తే నునున్నాను అంటూ భరోసా ఇచ్చేది..కష్టం వస్తే నీకేమీకాదు అని భుజం తట్టేది ఎవరూ లేనపుడు అండగా నిలిచేంది స్నేహితుడేనన్నారు. అందుకే స్నేహం అంత గొప్పదని కొనియాడారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'స్నేహితుల దినోత్సవ' కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ స్నేహం బంధుత్వం కంటే గొప్పదని, దానికి కులం లేదు, మతం, హోదా లేదన్నారు. అవగాహన సంస్థ కార్యాదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ స్నేహ స్వభావాన్ని తరుణ వయస్సు నుంచే అలవాటు చేయాలని మిత్రత్వం ప్రజల హృదయాల మధ్య వారధిగా నిలిచి మానవతా పతకాన్ని ఆవిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివం, భావన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో నర్సుపై దాడి

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లిలో దారుణం చోటుచేసుకుంది. నర్స్‌గా పనిచేస్తున్న యువతి (23)పై ప్రేమోన్మాది దాడికి పాల్పడ్డాడు. వడ్డేశ్వరంలోని హాస్టల్ వద్ద బ్లేడుతో దాడి చేశాడు. ఘటనలో యువతికి గాయాలయ్యాయి. ఘటనా స్థలాన్ని తాడేపల్లి పోలీసులు పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణా జిల్లాకు చెందిన యువతి ఓ ప్రైవేటు వైద్యకళాశాలలో మూడేళ్లుగా నర్సుగా పనిచేస్తోంది. వైద్యకళాశాలకు చెందిన హాస్టల్‌లోనే ఉంటూ విధులకు హాజరవుతోంది. ఆదివారం సెలవు కావడంతో చర్చికి వెళ్లి తిరిగి హాస్టల్‌కు చేరుకుంది. ఈ క్రమంలో యువతితో మాట్లాడేందుకు బందరు సమీపంలోని క్రోసూరుకు చెందిన క్రాంతి మౌళి యత్నించాడు. తాను ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకోవాలని కోరాడు. దీనికి ఆమె నిరాకరించింది. దీంతో ఆగ్రహించిన క్రాంతి మౌళి.. తన వద్ద ఉన్న బ్లేడుతో యువతి మెడపై దాడి చేశాడు. భయంతో ఆ యువకుడిని పక్కకు నెట్టే క్రమంలో ఆమె చేతిపైనా గాయాలయ్యాయి. యువకుడు పారిపోయేందుకు యత్నించగా.. స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. యువతిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామీణ పనులపై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని చిర్రావూరులో ఆదివారం కేఎల్‌యూ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో చిర్రావూరిలోని రైతులకు గ్రామీణ పనులు, రిసోర్స్ మ్యాపింగ్, టైం లైన్, వెన్ డయాగ్రమ్ వేసి అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చిర్రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వీరశెట్టి శ్రీనివాసరావు, కేఎల్‌యూ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ డాక్టర్ బి.బాలకృష్ణ, డైరెక్టర్ డాక్టర్ బి.రత్న ప్రసాద్, పి.అనురాధ, కె.భార్గవి, కె.స్నేహ సమీరా, డి.త్రిష, బి.వర్షిక, సీహెచ్ దివ్య, ఎస్.గాయత్రి, డి.సూసన్ జెమీమా తదితరులు పాల్గొన్నారు.

అన్నమాచార్య గృహ సంకీర్తన

విశాలాంధ్ర-తెనాలి : గురువు పెరవలి వంశీకృష్ణ జగడిగుంట పాలెంలోని ప్రగడ కోటయ్య నగర్‌లో ఆదివారం అందె బాల చంద్రమౌళి-రాజేశ్వరి గృహంలో శ్రీహరినామ సంకీర్తన బృందం తెనాలి వారిచే శ్రీ అన్నమయ్య గృహ సంకీర్తన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాదల సాయి వెంకట హనుమంతరావు, నాగ అర్చన, కొప్పరపు అనిత మాధవి, తూనుగుంట్ల దుర్గా, మల్లేశ్వరి, నరేంద్ర, వెంకటరామప్రసాద్, వెంకటేశ్వరరావు, లక్ష్మి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ నగర్‌కు మౌలిక సౌకర్యాలు కల్పించాలి

– సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు రూరల్ పరిధిలోని సీఆర్ నగర్‌కు మౌలిక సౌకర్యాలు కల్పించాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు (సీఆర్) నగర్ మూడవ బ్లాక్ సమావేశం శనివారం రాత్రి జరిగింది. ముఖ్యఅతిధిగా హాజరైన కోట మాల్యాద్రి మాట్లాడుతూ సీఆర్ నగర్‌లో సీపీఐ పోరాట ఫలితంగా విద్యుత్, రోడ్లు, కాలువలు తాత్కాలి కంగా ఏర్పాటు చేసుకోగలిగామన్నారు. అలాగే పల్స్ సర్వే నిర్వహించారని, ఓట్లు సాధించుకో గలిగా మని స్వచ్ఛ భారత్‌లో భాగంగా జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా సుమారు 3000 మరుగుదొడ్లు నిర్మిం చుకోగలిగామన్నారు. కానీ నూతనంగా ఏర్పడిన నగరపాలక సంస్థ పాలక వర్గం అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని వెంటనే మెయిన్ రోడ్డు అట్లాగే సైడ్ రోడ్డు, కాలువలు నిర్మాణంపై దృష్టి పెట్టాలని కోరారు. మెయిన్ రోడ్డుకు సంబంధించి గత ఎంపీ గల్లా జయదేవ్ కాలంలోనే శంకుస్థాపన చేశారని, వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధికి సీఆర్ నగర్ ఆమడ దూరంలో ఉందని అన్నారు. మెయిన్ రోడ్డు నిర్మాణం కార్యరూపం దాల్చలేదని అన్నారు. నూతనంగా ఏర్పడిన టీడీపీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు బాధ్యతలు తీసుకొని సీఆర్ నగర్‌కు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, దేవానాయక్, చల్లా మరియదాసు, హుస్సేన్ బి, నాగలక్ష్మి, మౌలాలి, కాసిం, నక్షత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

– సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు నగర 33, 34 డివిజన్‌ల అశోక్ నగర్ సీపీఐ శాఖ సమావేశం శాఖ సీపీఐ నాయకులు పెద్ది శ్రీనివాసరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముఖ్యఅతిధిగా హాజరైన జంగాల అజయ్ కుమార్ సమావేశాన్ని ప్రారంభించి ప్రసంగించారు. అనంతరం కోట మాల్యాద్రి మాట్లాడుతూ నగరంలోని పీకల వాగు సమస్య, రోడ్ల సమస్యపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గత 25 సంవత్సరాలుగా నార్ల వెంకటేశ్వరరావు మెమోరియల్ నగర పాలక సంస్థ ఆడిటోరియం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో సగం నిర్మాణం జరిగి ఎందుకు పనికిరాని విధంగా ఉందని అన్నారు. అశోక్ నగర్ శాఖ కార్యదర్శి ఆకిటి రామచంద్రుడు ఆధ్వర్యంలో అనేక పర్యాయాలు ప్రజల వద్ద నుంచి సంతకాల సేకరణ చేసి మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళినా కూడా ఏవిధమైనటువంటి ఉపయోగం లేకుండా పోయిందని, నూతనంగా ఏర్పడినటువంటి ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆడిటోరియంను సత్వరమే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు మేడా హనుమంతరావు, సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు, నగర కమిటీ ఆకిటి అరుణ్ కుమార్, రావుల అంజిబాబు, శాఖ సమితి సభ్యులు బెజవాడ సాంబశివరావు, బొడ్డుపల్లి విజయ్, ఆకిటి అనిల్ కుమార్, ఓలేటి సుశీల, చైత్రసుపల్లి సుధీర్, ఆకిటి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక చికిత్సలపై అవగాహన ఉండాలి

– దంత వైద్య నిపుణులు డాక్టర్ సయ్యద్ నజీమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేడు దంత వ్యాధులకు వచ్చిన ఆధునిక చికిత్సలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని దంత వైద్య నిపుణులు డాక్టర్ సయ్యద్ నజీమా అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'దంత వ్యాధులు-ఆధునిక చికిత్సలుపై ఆరోగ్య సభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యూష దంత వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది సహకారంతో నిర్వహించబడిన ఉచిత దంత పరీక్షల శిబిరాన్ని దాదాపు 120 మంది అవగాహన సంస్థ సభ్యులు వినియోగించుకున్నారు. ఈ శిబిరంలో అవసరం మేరకు మందులు, బ్రష్‌లు ఉచితంగా ఇచ్చారు. ఈ ఉచిత దంత పరీక్షల శిబిరాన్ని నంబూరు చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ, కొండా కోటిరెడ్డి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ నజీమా మాట్లాడుతూ దంతాలు ఆరోగ్యవంతంగా ఉంచుకోవడం చాలా ముఖ్యమని, దంతాలు లేకుండా ఆహారం తీసుకోవడం చాలా కష్టమన్నారు. దంతాల సహాయంతోనే ఆహారాన్ని బాగా నమిలి తినడం ద్వారా ఆరోగ్యంగా ఉండగలుగుతామని పేర్కొన్నారు. ఆహారాన్ని నమల్లేని స్థితిలో ఉంటే మనం మన శరీరానికి సరిపడా ఆహారం తీసుకోకపోవడం కాకుండా, తీసుకున్న ఆహారం కూడా సరిగా జీర్ణం కాక గ్యాస్ ట్రబుల్, అజీర్ణ లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని, ఈ నేపథ్యంలో దంతాలు ఎప్పటికప్పుడు ఆరోగ్యకరమైన స్థితిలో ఉంచుకుంటే ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. కనీసం 6 నెలలకొకసారైనా దంత వైద్యుల వద్దకు వెళ్లి దంతాలు క్లీనింగ్ చేయించుకోవాలని సూచించారు. మన పళ్ళు ఏదైనా పుచ్చినట్లు కనపడితే తొలి దశలోనే వాటిని గుర్తించి, ఎక్కువ ఇబ్బంది కాకుండా వైద్యులను సంప్రదించి తగిన వైద్యాన్ని పొందితే దంత సమస్య పెద్దది కాకుండా తక్కువలో నయమై ఆరోగ్యకరంగా మన దంతాలు ఉంచుకోగలుగుతామని తెలిపారు. దంతాలు పుచ్చిన సందర్భంలో వెంటనే డాక్టర్‌ను సంప్రదిస్తే ఆ పుచ్చును తొలగించి సిమెంట్ వేయడం లేదా క్యాప్‌ను అమర్చడం వంటి పద్ధతులు చేయడం వల్ల దంతాలు సురక్షితంగా ఉంటాయని అన్నారు. వ్యక్తి ఆరోగ్య స్థితిని బట్టి ఇంప్లాంట్స్‌ను వైద్యులు నిర్ణయిస్తారని, మన పళ్ళు కింద ఉన్న ఎముక గట్టితనాన్ని బట్టి ఏ రకమైన ఇంప్లాంట్స్ మంచిదో వైద్యులు నిర్ణయిస్తారన్నారు. అవగాహన సభ్యులు డాక్టర్ నజీమాను ఘనంగా సత్కరించారు. టీవీ సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా, ఆరోగ్య ప్రచారకులు వీవీరావు ప్రసాదరావు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు గ్రామ పరిధిలో గల టేకు తోట ఏరియాలో పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారంపై మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సీహెచ్ వెంకట్, ప్రొబేషనరీ డీఎస్పీ భార్గవి, సిబ్బంది కలసి దాడి చేసి 7గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.1510 నగదు, 4 సెల్ ఫోన్లను, ఒక మోటార్ సైకిల్‌ను సీజ్ చేసి వారిని అదుపులోనికి తీసుకున్నట్లు, వారిపై కేసు నమోదు చేసి తదుపరి కోర్టు వారి ముందు హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు. మండల పరిధిలో పేకాట, కోడి పందాలు ఇతర జూదాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయరాదని, చేసిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై వెంకట్ హెచ్చరించారు.

జూపూడి శ్రీనివాసరావును పరామర్శ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రోడ్డు ప్రమాదానికి గురై ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుం టున్న ఆంధ్రప్రదేశ్ రజక జనసేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావును పలువురు దళిత సంఘాల నేతలు ఆదివారం పరామర్శించారు. ఆదివారం ఉదయం చర్చికి వెళ్తున్న సమయంలో ఆయన రోడ్డు ప్రమాదానికి గురైయ్యారు. జీజీహెచ్‌లో చికిత్స అనంతరం పాతగుంటూరు లోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పలువురు దళిత సంఘాల నాయకులు పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

బ్లడ్ డొనేషన్ క్యాంప్ బ్రోచర్ ఆవిష్కరణ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మనం రక్తదానం చేసే ప్రతి రక్తపు బొట్టు దేశం కోసం ఉపయోగపడా లని మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు శాసనసభ్యులు కార్యాలయంలో కంపానియన్ షిప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించబోయే బ్లడ్ డొనేషన్ క్యాంప్ బ్రోచర్‌ను ఆదివారం గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కాంపానియన్ షిప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతో మందితో రక్తదానం చేయించి ఎంతోమందికి ప్రాణదానం చేశారన్నారు. ఆగస్ట్ 15న గుంటూరులోనీ బీఆర్ స్టేడియం ఎదురుగల అంజుమన్ షాది ఖానాలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబోతు న్నారని, అందులో ప్రతిఒక్కరూ భాగస్వాములై రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. కాంపినియన్ షిప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షబ్బీర్, సిరాజ్‌ను అభినందిస్తూ రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి యువతకు ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సిరాజ్, షబ్బీర్, మునీర్, మన్సూర్, జాబీర్, షఫీ, ఇర్ఫాన్, అలీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, పల్నాడు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి దివ్వెల శ్రీనివాసరావు 50వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని సీనియర్ న్యాయవాది బీఎల్ చిన్నయ్య కార్యాలయంలో దివ్వెల శ్రీనివాసరావు 50వ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. లీగల్ సెల్ అధ్యక్షులు మద్దినేని వెంకట చలపతిరావు ముందుగా పూలమాల వేశారు, సీనియర్ న్యాయవాదులు దుగ్గినేని బాపయ్య చౌదరి, పూజల వెంకట కోటయ్య, బీఎల్ చిన్నయ్య, గంగూరి అజయ్ కుమార్‌లు శాలువాలుతో సత్కరించారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు పీవీ నరసింహ శాస్త్రి, బగ్గి నరసింహారావుల సమక్షంలో కేక్ కట్ చేశారు. వీరితో పాటు బిక్కి నాగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర యువ నాయకులు వక్కంటి అజయ్, టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జి సరికొండ రాజు, పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో ఇళ్ళు అమ్మబడును

విశాలాంధ్ర- తెనాలి : తెనాలి సమీపంలోని పెదరావూరులోని జగనన్న కాలనీ పరిశీలిస్తుండగా ఇళ్ళు అమ్మబడును అన్న బోర్డును చూసి మంత్రి నాదెండ్ల మనోహర్ ఆశ్చర్యానికి లోనైయ్యారు. ఇచ్చిన ఇళ్ళ స్థలంలోకంటే సరైన కొలతల్లో కాకుండా బాగా ముందుకు ఇల్లు కట్టుకున్నప్పటికి ఎందుకు అనుమతి ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యత లేకుండా ఇళ్ళ నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఇళ్ళు కట్టుకున్న లబ్ధిదారులు గంజాయి తాగుతున్న యువకుల వల్ల అర్ధరాత్రిల్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నామని ఇక్కడ ఉండలేకపోతున్నామని మనోహర్ దృష్టికి తీసుకువచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసులు దాడి

విశాలాంధ్ర-మంగళగిరి: తెనాలి ఫ్లైఓవర్ సమీపంలో సాయి రెసిడెన్సిలో పేకాట ఆడుతున్నట్టు సమాచారం మేరకు పట్టణ పోలీసులు దాడి చేసి 14 మందిని అదుపులో తీసుకొని వారి వద్ద రూ.1,73,500 ల నగదు, 14 సెల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నార్త్ డిఎస్పి రవికాంత్ ఉత్తర్వుల మేరకు మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్‌కె ఖాదర్ బాషా ఆధ్వర్యంలో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ రాజు, జాకీర్ హుస్సేన్, కానిస్టేబుల్స్ టి ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు దాడి చేసి అదుపులో తీసుకున్నారు. కేసు నమోదు చేయడం జరిగింది.

ఎన్డీయే కూటమి మైత్రి బలపడాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ (ఎన్డీయే) కూటమి మైత్రి మరింత బలపడా లని గుంటూరు తూర్పు నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ ఆకాంక్షించారు. ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఉమా శంకర్ 6వ మండల అధ్య క్షులు సురేష్ జైన్‌తో కలిసి గుంటూరు తూర్పు టీడీపీ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ కలిశారు. స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఉపయోగపడే నోట్‌బుక్‌లను ఎమ్మెల్యే నసీర్‌కు అందజేశారు. అనంతరం డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్న పరిపాలనను అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌ను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశించిన స్వర్ణాంధ్రప్రదేశ్‌ను చేసేం దుకు కూటమిలోని ప్రతి కార్యకర్త, నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కృషి చేయాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌ను కలిసిన వారిలో బీజేపీ నాయకులు, అహల్య హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : 2024 డిసెంబర్ 26 నుంచి 2025 డిసెంబర్ 26 వరకు ఒక సంవత్సరం పాటు సీపీఐ నూరు సంవత్సరాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని పార్టీ జాతీయ సమితి పిలుపు నిచ్చిందని ఈ నేపథ్యంలో ఒక సంవత్సరం పాటు పార్టీ విప్లవ ఉద్యమ చరిత్రను వాడవాడల పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పిలుపునిచ్చారు. ఆదివారం తాడేపల్లి సీపీఐ కార్యాలయంలో(నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో) తాడేపల్లి ప్రాంత సీపీఐ కార్యకర్తల ముఖ్య సమావేశం సీపీఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ పేదవాడి భవిష్యత్తు కమ్యూనిస్టు పార్టీ చేతుల్లో ఉందని ఏ సమస్యనైనా సీపీఐ ముందుండి పోరాడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన రూ.15 వేల కోట్లను గ్రాంట్‌గా మార్చాలని, పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం డిసెంబర్ నెలకి సీపీఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకోనుందన్నారు. ప్రస్తుతం శాసన సభ్యులుగా గెలిచిన మంత్రిగా ఉన్నటువంటి నారా లోకేష్ హామీలు ఇచ్చి ఉన్నారని ఫారెస్ట్ భూములకి పట్టాలు ఇస్తామని, ఇరిగేషన్ భూములకి పట్టాలిస్తామని, రైల్వే భూములకు పట్టాలిస్తామని ఇంకా అనేక వాగ్దానాలు చేసి ఉన్నారని అవన్నీ అమలు చేయాలని సీపీఐగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్ర మంలో సీపీఐ మంగళ గిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, తాడేపల్లి సీపీఐ నాయకులు మానికొండ దాంగే, మున గాల రామారావు, దొంత కోటేశ్వరరావు, కర్రి సురేష్, శీలం శ్యామ్ ప్రసాద్, ఎన్.లక్ష్మణ, సిహెచ్ క్రాంతి, సీహెచ్ బోసు బాబు, శీలం అనిల్ కుమార్, లంకే ప్రశాంత్ రాజు, లంకే ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

మార్చి నాటికి దేశ వ్యాప్తంగా 4జీ సేవలు : పెమ్మసాని

విశాలాంధ్ర-తాడికొండ: దేశవ్యాప్తంగా వీలైనంత వేగంగా 4జీ సేవలు విస్తరింపజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయని గ్రామీణాభి వృద్ధి, కమ్యూనికేషన్స్‌శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడికొండ బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 4జీ టవర్‌ను పెమ్మసాని స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. బేస్ బ్యాండ్ యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం మీడియాతో పెమ్మసాని మాట్లాడుతూ ఈ ఏడాది సెప్టెంబరు నాటికి 70శాతం, రాబోయే ఏడాది మార్చి లోపు 100 శాతం 4జీ సేవలను దేశవ్యాప్తంగా అమలు చేయబోతు న్నామని వివరించారు. బీఎస్ఎన్ఎల్‌ను 4జీ సేవలతో ఆధునీకరించాలని ప్రభు త్వాలు నిర్ణయించాయని చెప్పారు. ఏపీలో క్వాలిటీతో కూడిన 4జీ సేవలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. అతి తక్కువ ధరలకే ఇంటర్నెట్ సేవలను ప్రజలు వినియోగించుకోవడమే లక్ష్యంగా కేంద్రం 4జీ టవర్లను సిద్ధం చేస్తుందన్నారు. బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ జె.రవి, ఏపీ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శేషాచలం మాట్లాడుతూ ఏపీలో 300 లొకేషన్లను సిద్ధం చేసి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. 400 సెంటర్లలో టవర్స్‌కు పరిక రాలను అమర్చి చేసి 4జీ సేవలు అందించడానికి సమాయత్తం అవుతున్నట్టు పేర్కొన్నారు.

ఖాతాదారులే యజమానులు

విశాలాంధ్ర-మంగళగిరి : ఖాతాదారులే యజమానులుగా గల ఏకైక బ్యాంకు 'ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ అని, అతి తక్కువ వడ్డీతో లోన్లు ఇచ్చే బ్యాంక్ ది విశాఖపట్నం బ్యాంక్ అని పిల్లలమర్రి నాగేశ్వరరావు అన్నారు. ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆదివారం మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలోని శివాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పిల్లలమర్రి నాగేశ్వరరావు, కమిటీ మెంబర్ ఆల వెంకటస్వామి, మంగళగిరి బ్రాంచ్ మేనేజర్ రవిశంకర్‌లు మాట్లాడుతూ ఈ బ్యాంకు 109 సంవత్సరాల క్రితం విశాఖపట్నంలో ప్రారంభమైందని ఇప్పటికి 51 బ్రాంచీలతో రూ.7వేల కోట్ల టర్న్ అవర్‌తో ఉన్నత మధ్యతరగతి పేద వర్గాలకు సమస్త రంగాల ప్రజల సౌకర్యార్థం ఈ బ్యాంకు పని చేస్తుందన్నారు. ఈ బ్యాంకులో షేర్ హోల్డర్స్‌కు అనేక సేవలందిస్తూ దేశంలోనే ఉన్నత బ్యాంకుల్లో 5వ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఈ బ్యాంకులో సభ్యులైన వారు ప్రతి ఒక్కరూ యజమానితో సమానమని, సమాన భాగస్వాములు అవుతారని, ఈ బ్యాంకులో అందరూ ఖాతాదారులుగా చేరి సమిష్టి కృషితో అందరము కలిసి సంఘ సభ్యులు అభివృద్ధి కోసం పాటు పడదామని అన్నారు. సమావేశంలో పెదవడ్లపూడి గ్రామ ప్రముఖులు నాగాళ్ళ వెంకట్రావు, అన్నే చంద్రశేఖర్, మాదల రమేష్, జవ్వాది సాంబశివరావు, జవ్వాది అమ్మయ్య చౌదరి, చిట్టి బొమ్మ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాధవి యువతకు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి రాజకీయాల్లో వచ్చే నేటి యువతకు స్ఫూర్తి దాయకం అని టీడీపీ నాయకులు, ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షులు షేక్ సుభాని అన్నారు. ఎమ్మెల్యే మాధవికి వచ్చిన నెలవారీ జీతాన్ని ప్రజలకు, సేవా కార్యక్రమాలకు ఇవ్వాలని తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ ఆదివారం టీడీపీ నాయకులు, షేక్ సుభాని కలిసి స్కూలు విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు మాధవికి అందచేశారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవి సివిల్స్ కు ప్రిపేర్ అవుతూ ప్రజలకు సేవ చేయాలని అనూహ్యంగా రాజకీయాలలోకి వచ్చి ఎన్నికలలో 50వేల పై చిలుకు ఓట్లతో గెలిచి నేడు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో ఉదయాన్నే స్కూటీపై పర్యటిస్తూ స్థానిక సమస్యలను అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలను పరిష్కరించడాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో నన్ను కలవడానికి వచ్చే కార్యకర్తలు విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు ఇచ్చినట్లుగానే ప్రేరణగా తీసుకొని పుష్పగుచ్ఛాలు, శాలువాలు కాకుండా ప్రజలకు లేదా విద్యార్థులకు ఉపయోగపడే వాటిని తీసుకురావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

యూజీసీ జాయింట్ సెక్రటరీను కలిసిన ఏఎన్‌యూ వీసీ

విశాలాంధ్ర-మంగళగిరి : న్యూఢిల్లీలోని యూనివర్సిటీ గ్రాండ్స్ కమీషన్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ అవిచల్ రాజ్‌కపూర్‌ను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌చార్జ్ ఉప కులపతి ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఓ అకడమిక్ వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు విజయవాడలో విచ్చేసిన ఆయనతో వీసీ భేటీ అయ్యారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూర విద్యా కేంద్రం వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో ఇచ్చిన అనుమ తితో కోర్సులు నడుస్తున్నాయని, ప్రస్తుతం ఆర్ట్స్ విభాగంలో కోర్సులు మాత్రమే ఉన్నాయని, సైన్స్ కోర్సులకు దరఖాస్తులు చేసుకున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సైన్స్ కోర్సుల ద్వారా ఎక్కువ మంది విద్యార్థులు విద్యనభ్యసించే అవకాశం ఉంటుందని ఆయనకు తెలియజేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందని అందుకు నాణ్యమైన బోధన, స్టడీ మెటీరియల్, విద్యార్థి సేవలు ముఖ్య కారణమని వివరించారు. విశ్వవిద్యాలయ దూరవిద్య సేవలను విస్తృతం చేసే క్రమంలో సైన్స్ కోర్సులను త్వరిత గతిన మంజూరు చేయాలని కోరారు. అనంతరం వీసీ గంగాధరరావు రాజ్‌కపూర్‌ను దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వంకాయల పాటి వెంకటేశ్వర్లు, పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి.రామ చంద్రన్, కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎన్వీ రమణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

నేడు జిల్లా సీపీఐ జనరల్ బాడీ సమావేశం

– జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతీ వర ప్రసాద్

విశాలాంధ్ర-నరసరావుపేట: భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సమావేశం ఆగస్టు 5న నరసరావుపేట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు జరుగును. జనరల్ బాడీ సమావేశం పట్టణంలోని షాదీ ఖానాలో ఏర్పాటు చేస్తున్నట్లు జిలా కార్యదర్శి మారుతీ వర ప్రసాద్ తెలిపారు. పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుండి నియోజకవర్గ కార్యదర్శులు, మండల కార్యదర్శులు బాధ్యత తీసుకొని పార్టీ శాఖ కార్యదర్శులు సభ్యులందరితో జిల్లా జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. సమావేశానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జంగాల అజయ్‌కుమార్, కేవీవీ ప్రసాద్ హాజరవుతారని పార్టీ సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సాగర్ ప్రాజెక్ట్‌కు చేరిన భారీగా వరద

– నేటి ఉదయం 8 గంటలకు రేడియల్ క్రస్ట్ గేట్లు ఎత్తివేత

– 576 అడుగులకు చేరిన నీటిమట్టం



విశాలాంధ్ర-విజయపురిసౌత్ : నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో సాగర్ జలాశయం నిండు కుండలా మారి జలకళను సంతరించుకుంది. ఎగువన గల శ్రీశైలం జలాశయానికి జూరాల, తుంగభద్రల నుండి 4,87,451 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుంది. దీంతో శ్రీశైలం జలాశయం గరిష్ట స్థాయిలో కొనసాగుతోంది. అదనంగా వచ్చే నీటినంతటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 10 రేడియల్ క్రస్ట్ గేట్లు 15 అడుగుల మేర ఎత్తి స్పిల్వేమీదుగా దిగువకు 3,69,250 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. కుడి,ఎడమ విద్యుదుత్పాదన కేంద్రాల ద్వారా 58,461 క్యూసెక్కులు విడుదలవుతుంది. మొత్తం దిగువన గల నాగార్జున సాగర్ జలాశయానికి 4,27,711 క్యూసెక్కులు విడుదలవుతుంది. నాగార్జున సాగర్ జలాశయం నీటిమట్టం క్రమంగా పెరుగుతూ గరిష్ట స్థాయికి చేరువలో ఉంది. ప్రస్తుతం ఆదివారం సాయంత్రం 6 గంటలకు సాగర్ జలాశయం నీటిమట్టం 576.10 అడుగులు కాగా 271.9007 టీఎంసీలకు సమానం. గరిష్ట స్థాయి నీటిమట్టం 590.00 అడుగులు ఎగువ నుండి వరద కొనసాగుతుండటంతో దిగువకు నీటిని విడుదల చేసేందుకు సాగునీటి శాఖ అధికారులు నిర్ణయించారు.

నేడు నాగార్జున సాగర్ గేట్లు తెరిచేందుకు సిద్ధమవుతున్న అధికారులు

విశాలాంధ్ర-నరసరావుపేట : నాగార్జున సాగర్‌కు శ్రీశైలం నుంచి వరద ప్రవాహం కొనసాగుతుంది. ఆదివారం సాయంత్రానికి డాం నీటి మట్టం పూర్తి స్థాయిలో పెరగటంతో సోమవారం ఉదయం 8 గంటలకు సాగర్ గేట్లను తెరిచేందుకు అధికారుల సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం సాగర్‌కు ఇన్‌ఫ్లో 4,0 049 క్యూసెక్కులు ఉండగా, ఔట్ ఫ్లో 37,873 క్యూసెక్కులు ఉంది. సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ఆదివారం సాయంత్రానికి 576 అడుగులకు చేరింది. దీంతో సోమవారం సాగర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేయనున్నారు.

సోమశేఖర్ ఉద్యోగ విరమణ

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక శృంగారవనం ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్.ఎం కొమ్మాలపాటి సోమశేఖర్ ఆదివారం ఉద్యోగ విరమణ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు జీవి ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవి, మక్కెన మాట్లాడుతూ కొమ్మాలపాటి సోమశేఖర్ 34 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలందించి ఎందరో విద్యార్థినీ విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్ది, నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు పఠాన్ అయుబ్ ఖాన్, మీసాల మురళి కృష్ణ, పివి సురేష్, పల్ల మీసాల దాసయ్య, బెజవాడ నాగేశ్వరరావు, నాగేంద్రుడు, ఎస్.వెంకటేశ్వరరెడ్డి, ఎం నరసయ్య, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శాకాంబరి దేవిగా శ్రీలక్ష్మి అమ్మవారు



విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని నిదానంపాడు అగ్రహారంలో కొలువైయున్న శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారు ఆదివారం శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఆషాఢ మాసం చివరి ఆదివారం పురస్కరించుకుని దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమీషనర్, కార్యనిర్వాహణాధికారి పి.సైదమ్మబాయి ఆధ్వర్యంలో అర్చక స్వాములు అమ్మవారిని వివిధ రకాల పండ్లు, కూరగాయలతో అలంకరించారు. దూర, సుదూర ప్రాంతాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి దేవస్థానం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూలైన్ ద్వారా ప్రశాంతంగా వెళ్ళి అమ్మవారిని దర్శించుకున్నారు. తొలత ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహణాధికారి సైదమ్మబాయి అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అమ్మవారికి నక్షత్ర హారతి, సాయంత్రం అమ్మవారి పల్లకీ సేవ ప్రదక్షిణలు నిర్వహించారు.

ముటుకూరు గ్రామాభివృద్ధికి కృషి చేస్తా



విశాలాంధ్ర-దుర్గి : ముటుకూరు గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నెల రోజుల క్రితం ఆయన ముటుకూరు గ్రామ సర్పంచిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన విషయం విధితమే. ఆయన విశాలాంధ్ర ప్రతినిధితో గ్రామ అభివృద్ధి గురించి మాట్లాడారు. గ్రామంలో మౌళిక సదుపాయాలైన రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజి, వీధిలైట్లు కల్పనకు కృషి చేస్తానని, గ్రామంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానన్నారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సహాయ సహకారాలు, సూచనలు, సలహాలకు అనుగుణంగా పని చేసి గ్రామాభివృద్ధికి తోడ్పడతానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి సర్పంచి పదవిని అప్పగించిన గ్రామ పెద్దలకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

వైభవంగా రేణుక అంకమ్మ తల్లి వార్షికోత్సవం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని బుచ్చిపాలెం గ్రామంలో కొలువైన రేణుక అంకమ్మ తల్లి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ పాల్గొని వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామదేవతలు జాతరలో పూజలు నిర్వహించడం లోక కళ్యాణ కోసమేనని పాడి పరిశ్రమ ఆయురారోగ్యాలు కలగజేయాలని రేణుక అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు తెలిపారు. భక్తులకు అన్నాదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు పరుచూరి నాని, సర్పంచ్ క్రాప వీర సింహం, మాజీ సర్పంచ్ పి పూర్ణ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అత్తిమల రమేష్, గల్లా బాబురావు, బెల్లం గోపాలరావు, భాష్యం ఆంజనేయులు రేణుక అంకమ్మ తల్లి ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాబు మాన్యువల్‌గా చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఉపాధ్యాయుల సర్దుబాటు మండల స్థాయిలో చెయ్యాలని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు, ఎస్టీయూ రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాలలు లేకుండా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని కోరారు. 6వేలకు పైగా వున్న స్కూల్ అసిస్టెంట్ ఖాళీలలో వెంటనే పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. పాఠశాల విద్యలో సమాంతరంగా ఇంగ్లీష్, తెలుగు మీడియంలను కొనసా గించాలని కోరారు. మున్సిపల్ ఉపాధ్యా యులకు పదోన్నతులు కల్పించాలని, 12 వ పీఆర్సీ కమిషన్ చైర్మన్ నియామకం చేసి, ఐ.ఆర్ వెంటనే ప్రకటించాలని కోరారు. కస్తూర్బా స్కూల్ ఉపాధ్యాయునీలకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం మారి రెండు నెలలు అయినా ఇంకా ఉపాధ్యాయులపై యాప్‌ల అదనపు భారం తగ్గించలేదని అన్నారు. యాప్‌లనూ రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్టీయూ పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి వడ్లన జయప్రకాష్, చిలకలూరి పేట మండల అధ్యక్షులు బొంతా రవికుమార్, ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, యడ్లపాడు మండలం అధ్యక్షులు జీ కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, నాదెండ్ల మండల అధ్యక్షులు షేక్ మక్బుల్ భాష, ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు చావలి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అవకాశవాద రాజకీయాన్ని పోషిస్తున్న బీజేపీ

ఆల్ ఇండియా కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు



విశాలాంధ్ర-వినుకొండ : పంజాబ్ రాష్ట్రంలోని మానసా సిటీలో మూడు రోజులు పాటు నిర్వహించే అఖిలభారత కిసాన్ మహాసభ, జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఆదివారం ప్రారంభిం చారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఆల్ ఇండియా కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాధికారం కోసం అవకాశవాద రాజకీ యాలని పెంచి పోషిస్తున్న బీజేపీ మిత్రపక్షమైన టీడీపీ, జనసేన పార్టీలు, అదేవిధంగా వైఎస్ఆర్ పార్టీ ధన బలంతో అధికారాన్ని ఉపయోగించుకొని దౌర్జన్యాలతో రాజ్యాధికారాన్ని కాపాడు కోవాలని ఎన్నో ప్రయత్నాలు చేసింది. అయినా ఫలించలేదు ఎన్డీఏ కూటమి అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యల్ని విడగొట్టిన ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన ప్రత్యేక హోదా గాని, ప్రత్యేక బడ్జెట్ గాని, పరిశ్రమలు గాని, కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన రాబడులను కూడా రాబట్టలేక, ప్రశ్నించలేక ఎన్డీఏ ప్రభుత్వానికి గులాం గురి చేస్తున్నారు. దీనివలన ఆంధ్రరాష్ట్రా నికి భవిష్యత్తులో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలు ఎక్కువగాను ఆచరణలో ఒక్క అడుగు కూడా ముందుకు పోకుండా వారికి వారే అడ్డుపడుతు న్నారని భవిష్యత్తులో ఆంధ్ర రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం సోమనాథ్ కమిషన్ సిఫార్సుల కోసం అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని కొనసాగిస్తామని దానికి ఆల్ ఇండియా సంఘం మొదటగా పిలుపు ఇవ్వాలని మాట్లాడారు.

చిన్న రామయ్య సేవలు ఏనలేనివి

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ మండలం మక్కెన చిన్న రామయ్య సేవలు ఏనలేనివని ఆయన సేవలను వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కొనియాడారు. మక్కెన చిన్న రామయ్య 7వ వర్ధంతిని పురస్కరించుకొని పెద్దకంచర్ల, రావిచెట్టు పెద్ద కంచెర్ల కాలనీ, రామయ్య స్వగ్రామం అస్సనాయుడు పాలెం గ్రామంలో ఆయన చిన్న రామయ్య విగ్రహాలకు ఆయన తనయుడు మక్కెన మల్లికార్జునరావు, ఆయన కుమారుడు డాక్టర్ మణికంఠ అల్లుళ్ళు కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా ఎన్డీయే కూటమి నేతలతో కలిసి హాజరైన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చిన్నరామయ్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. చినరామయ్య సేవలను గుర్తు చేసుకుంటూ ఆన ఆశయ సాధనకు మక్కెనతో కలిసి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, ఐదు మండలాల నాయకులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీల బ్రోచర్ ఆవిష్కరణ



విశాలాంధ్ర-తాడేపల్లి : ఈ నెల 10న తాడేపల్లి ఆశ్రమం రోడ్డులోని అమరావతి ఐకాన్‌లో జరుగుతున్న చిత్ర లేఖనం పోటీల ద్వారా బాల బాలికల్లో పట్టుదలతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని బాలోత్సవాల రాష్ట్ర బాధ్యులు పిన్నమనేని మురళీ కృష్ణ చెప్పారు. చిత్రలేఖనం పోటీలకు సంబంధించి బ్రోచర్‌ను ఆదివారం అమరావతి క్లబ్ హౌస్‌లో ఆవిష్కరించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ బాలల అభివృద్ధి విషయమై కేంద్రీకరణే లక్ష్యంగా మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం పని చేస్తుందని, పిల్లల మనసుకు, మెదడుకు పదును పెట్టడంతో పాటు ఒకే అంశంపై దృష్టి పెట్టడం, కష్టపడటం చిత్రలేఖనం ద్వారా సాధ్యమవుతుందన్నారు. సెల్ఫోన్, టీవీల నుంచి దృష్టి మళ్లించడానికి, శక్తియుక్తులు బయటకు తీయడానికి పోటీలు దోహదం చేస్తాయన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, ఆ త్యాగాల ద్వారా సిద్ధించిన ఫలాలు నేడు మనం అనుభవిస్తున్న తీరు యువతరానికి తెలియజెప్పడమే ముఖ్య ఉద్దేశమని చెప్పారు. తాడేపల్లి రోటరీ క్లబ్ అధ్యక్షులు, మంగళగిరి సిటీ కేబుల్ ఎమీ రావూరి రమేష్‌బాబు మాట్లాడుతూ ఎంటీఎంసీ ఆధ్వర్యంలో జరిగే చిత్రలేఖనం పోటీలను జయప్రదం చేయాలని కోరారు. పాల్గన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు ఇవ్వడంతో పాటు విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. సాయంత్రం 4 గంటలకు జరిగే సభలో తల్లిదండ్రులు, విద్యార్థులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి జెవి రావు, విశ్రాంత లెక్చరర్ స్వాములు, బాలోత్సవం ప్రతినిధులు గాదె సుబ్బారెడ్డి, వై.సుబ్బారావు, ఎం.సంధ్యారాణి, వై.సుధ, బిట్రా రామారావు, ఎం.మనోహరరెడ్డి, సురేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా రామలింగ చౌడేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : దేవాంగ చేనేత కులదేవత శ్రీశ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారు జన్మదినోత్సవాన్ని అమరావతి దేవాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మంగళగిరిలోని కొప్పురావు కాలనీ ఐదవ లైను గల ఆ సంఘం కోశాధికారి అల్లాక నమశ్శివాయ ఇంటి వద్ద నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహిళలు బోనాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ముందుగా ఈ పూజా కార్యక్రమంలో మంగళగిరి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బల్ల వెంకటరమణ, అల్లక తాతారావు, అల్లక నమశ్శివాయ, ప్రత్యేక అతిథులుగా దేవాంగ అమరావతి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాడిశెట్టి శివ శంకరరావు, గౌరవ అధ్యక్షులు మత్స నిరంజన్ కుమార్, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బండారు ఆనంద ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, మంగళగిరి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నందం అబద్దయ్య, దామర్ల రాజు, గుత్తికొండ ధనుంజయరావు, జనసేన మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు జగ్గవరపు శ్రీనివాసరావు, దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మహిళలు బోనాలతో గ్రామ ఉత్సవంలో పాల్గొన్నారు. కోలాట నృత్య ప్రదర్శన, సన్నాయి మేళాలు, కనకతప్పెట్లు, తీన్మార్, వాద్య బృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు బాణాసంచా కాల్పులతో ఘనంగా జరిగింది. ఆలయంలో శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి పంచామృత అభిషేకాలు జన్మదినోత్సవ కుంకుమ పూజలు కన్నుల పండువగా జరిగింది.

హృదయార్చన కార్యక్రమం

విశాలాంధ్ర-తాడేపల్లి : త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళాశాసనాలతో ఆదివారం జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆశ్రమంలో నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు ఆధ్వర్యంలో భగవద్ రామానుజాచార్యుల వారిని స్తుతిస్తూ హృదయార్చన అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది పాల్గొని రామానుజుల వారి సంకీర్తనలతో సనాతన ధర్మ ప్రచారాన్ని కొనసాగిస్తూ కీర్తనలు పాడారు. భగవద్ రామానుజచార్యులు వారు చేసిన ఎన్నో సంఘ సంస్కరణను కొనియాడుతూ యావత్ ప్రపంచానికి వారిని గురించి తెలియజేయాలని ఉద్దేశంతో ఈ హృదయార్చన అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘర్షణలను ప్రోత్సహిస్తే సహించం : ఎమ్మెల్యే జీవి

విశాలాంధ్ర-వినుకొండ : నియోజకవర్గంలో ఘర్షణలు ప్రోత్సహిస్తే బొల్లా నైన బొక్కలో వేపిస్తామని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. ఆదివారం రాత్రి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి శవాలతో రాజకీయాలు చేయడం మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకి తగాదాలు పెట్టడం అలవాటైపోయిందని. మే 18 వ తేదీన వైసీపీ ఆపధర్మ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏనుగుపాలెంలో అనుమానాస్పద మహిళ మృతి చెందడం జరిగిందని. అప్పుడు ఎందుకు కేసు విచారించలేదని. కనీసం ఆ గ్రామానికి కూడా బ్రహ్మనాయుడు వెళ్ళలేదని జీవి విమర్శించారు. ఇప్పుడు మృతి చెందిన దేవి హత్యకు గురైందని టీడీపీ ఇదే బాధ్యత అంటూ బ్రహ్మ నాయుడు గావు కేకలు పెడుతున్నాడని. నియోజకవర్గ ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించిన బ్రహ్మనాయు డుకి బుద్ధి రాలేదని అన్నారు. ఆనాడు ఏనుగుపాలెం మహిళ మృతి గురించి తాను పోలీసులతో మాట్లాడానని. పోస్ట్ మార్టం నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామన్నారని. అయితే బ్రహ్మనాయుడు ఫోరంసిక్ రిపోర్టు రాకుండానే. ప్రభుత్వంపై నిందలు వేస్తున్నాడని జీవి అన్నారు. జగన్ రెడ్డి బాబాయి హత్య జరిగి ఐదేళ్లు గడుస్తున్న జగన్ రెడ్డి . బ్రహ్మనాయుడు నోరు ఎందుకు ఎత్తరని జీవీ ప్రశ్నించారు. వినుకొండలో. రషీద్ హత్య కేసులో తొమ్మిది మందికి పైగా డిమాండ్కు పంపడం జరిగిందని అన్నారు. నియోజకవర్గం ప్రశాంతంగా ఉండటం బ్రహ్మనాయుడుకు మింగుడు పడటంలేదన్నారు. వేల్పూరులో ఘర్షణలు తలెత్తకుండా ఉండేందుకే పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఇక సాగర జలాలు పుష్కలంగా వస్తున్నాయని రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై హర్షం వ్యక్తం చేస్తున్నారని. ఈ క్రమంలో బ్రహ్మనాయుడు తగాదాలు సృష్టించడం పద్ధతి కాదన్నారు. కాగా వైసిపి హయాంలో దొంగ పెన్షన్లు చేర్చిన వారిని నేడు తొలగించడం జరిగిందని జీవి అన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ. ఎన్నికలు జరిగి 50 రోజులు కూడా కాలేదు బ్రహ్మనాయుడు జీర్ణించుకోలేకపోతున్నాడని. రషీద్ హత్య కేసులో ఇప్పటికే ప్రభుత్వం పదిమందిని అరెస్టు చేసి డిమాండ్కు పంపడం జరిగిందని. అలాగే వైసిపి హయాంలో చేర్పించిన దొంగ పెన్షన్లన్నీ నేడు తొలగించటం జరుగుతున్నదన్నారు. అభివృద్ధి పనులకు అడ్డు తగులుతూ. తగాదాలు ప్రోత్సహిస్తే సరైన రీతిలో బుద్ధి చెబుతామన్నారు. ఎన్నికల సమయంలో ఎన్నికల అనంతరం జరిగిన ఘర్షణలో ఎక్కువమంది టీడీపీ వర్గీయులే గాయాల పాలయ్యారని తెలిపారు.

వరిసాగుకు .... నారుమళ్ళు సిద్ధం



విశాలాంధ్ర-పిడుగురాళ్ల: గడిచిన రెండు సంవత్సరాలుగా సాగర్ జలాశయానికి నీరు లేక సాగర్ ఆయకట్టు పరిధిలో వరినాట్లు వేయని సంగతి విధితమే. మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాల మూలంగా కృష్ణానది పై ఉన్న జలాశయాలు గత కొన్ని రోజులుగా నిండుతూ నాగార్జున సాగర్ కూడా నిండుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా నీరు లేకపోవటం మూలంగా మాగాణి భూములను మెట్ట భూములుగా మార్చి సాగు చేశారు. సాగర్ ఆయ కట్టు పరిధిలో బావులు, బోర్లు కింద మాత్రమే వరి సాగు చేయడం జరిగింది. పశుగ్రాసానికి కూడా రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి. ఒక్క దిండు వరిగడ్డి రూ.150 చొప్పున కొనుగోలు చేసిన పరిస్థితి ఏర్పడింది. నీరు లేకపోవటంతో ఎకరా రూ.5000 లెక్కన కౌలుకు ఇవ్వటం జరిగింది. ప్రస్తుతం మగాణి ఎకరాకు 10 నుంచి 15 బస్తాల వరకు కౌలుకు తీసుకోవటానికి రైతాంగం సిద్ధపడుతున్నారు. నాగార్జునసాగర్ జలాశయం పూర్తిగా నిండు తుండటంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తిరిగి మెట్ట భూములను వరినాట్లు వేయటానికి సిద్ధం చేస్తున్నారు. నాగార్జునసాగర్ కుడికాలువ కింద ఎక్కడికక్కడ రైతాంగం వరి నారు పోయటా నికి నారుమళ్ళు సిద్ధం చేస్తున్నారు. సాగర్ జలాశయం పూర్తిగా నిండటంతో వరి పంట పండించ డానికి రైతులు సమాయత్తమవుతున్నారు. నాటు, వెదజల్లే పద్ధతులలో సాగుకు ఉపాక్రమిస్తు న్నారు. ఈ ఏడాది పశుగ్రాసానికి కొరత లేకుండా ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

9న క్విట్ కార్పొరేట్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లి : కార్పొరేట్ కబంధ హస్తాల నుంచి వ్యవసాయ రంగాన్ని కాపాడుకునేందుకు, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన జరుగు క్విట్ కార్పొరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అన్నారు. ఆదివారం ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద ఉన్న కేబీ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ 2014వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ బీజేపీ ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి నమ్మబలికిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాన్ని విచ్ఛిన్నం చేసే విధంగా నల్లచట్టాలు తీసుకువచ్చిందని ఆయన విమర్శించారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో క్విట్ ఇండియా పిలుపునిచ్చిన ఆగస్టు 9వ తేదీన జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో, గ్రామాలలో క్విట్ కార్పొరేట్ కార్యక్రమంలో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు నిరసనలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం గుంటూరు జిల్లా నాయకులు మొలక శివ సాంబిరెడ్డి, కె.రామస్వామి, వేములపల్లి వెంకట్రామయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తక బహూకరణ



విశాలాంధ్ర- తెనాలి : జాతీయ అవార్డు గ్రహీత వేజళ్ల ఉమామహేశ్వర్ పుస్తక పఠన ఆవశ్యకతను వివరిస్తూ అభివృద్ధి చెందిన దేశాల్లో గ్రంథాలయాలకు అత్యధిక ప్రాముఖ్య ఇస్తారని, సమాజంలో నైతిక విలువలు, వ్యక్తుల్లో సృజనాత్మకత, ఉహాశక్తి, జ్ఞాపకశక్తి, విచక్షణాజ్ఞానం, లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలనేది పుస్తక పఠనం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. వేజళ్ల వెంకట సుబ్బారావు విద్యాట్రస్టు ఆధ్వర్యంలో తెనాలి మహిళా బాలల గ్రంథాలయము, కొత్తపేట, తెనాలి గ్రంథాలయానికి గ్రంథాలయ పుస్తకాలను వేజళ్ల నవ్య బహూకరించారు. పుస్తక పఠనం వలన మానసిక వికాసముతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా పెరుగుతాయన్నారు. ఆధునిక విజ్ఞానము పెరిగిన తరువాత గ్రంథాలయాలకు వచ్చిన పుస్తక పఠనం చేసే వారు తగ్గారని, అందరూ సెల్‌ఫోనల్లలోనే మునిగిపోతున్నారని అన్నారు. తెలుగు భాష కూడా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి తరాన్ని గ్రంథాలయము వైపు ఆకర్షితులను చేసి మన సాహిత్యము రాబోయే తరాలకు అందించే ప్రయత్నం చేయాలని చెప్పారు. విలువైన పుస్తకాలను గ్రంథాలయాలకు బహూకరిస్తామన్నారు. గ్రంథాలయ అధికారి కోడూరి అంజని దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రతి ఆదివారం పిల్లలకు రూం టి రీడ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

CHANGE OF NAME

I, **Kotthamasu Vijaya Bhaskara Rao,** S/o.Venkateswara Rao, R/o.26th Ward, Macherla hereby states to the public that my father's actual name is Kotthamasu Venkateswara Rao. My present Aaadhaar card clearly reveals his name. But in my Metlife Policy No. 1200800460214 his name was wrongly mentioned as 'Kattamasu Shankar Rao' Hence declared my father's name as **Kotthamasu Venkateswara Rao.**

మహారాజశ్రీ మాచర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

CC No. : 317/2019

బిట్వీన్ :
మార్క్ ఫెడ్ అగ్రో సర్వీస్ సెంటర్ మాచర్ల, రిప్రజెంటెడ్ బై ప్రొప్రైటర్ : మద్ది శ్రీ రామ్మూర్తి ...కంప్లైనెంట్.

వర్సెస్

గొబ్బూరి రామాంజనేయులు. ... ముద్దాయి.

To,
గొబ్బూరి రామాంజనేయులు తండ్రి. పున్నయ్య, ఇంటి నెం:3-264, అమ్మని జమ్మలమడక గ్రామం, మాచర్ల మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు చెక్కు డిజానర్ కేసులో శ్రీ కోర్టు వారు నీకు ఎన్నిమార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున వాయిదాను ది.21.8.2024కు నీ యొక్క హాజరు నిమిత్తం వేసినారు. కావున నీవు పై తేదీన పై కోర్టులో ఉ॥గం॥10:30ని॥లకు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరు అయ్యి నీకు గల అక్షేపణలను తెలియజేసుకొన వలసింది. లేనియెడల కేసు నీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచుటమైనది.

వాయిదా తేది: 21-8-2024.

జే. నాగేశ్వరరావు, కంప్లైనెంట్ తరపు న్యాయవాది
రామాటాకీస్ దగ్గర, మాచర్ల.

ఉద్యోగిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా కలెక్టర్ సీసీ (క్యాంపస్ క్లర్క్) గా పనిచేసిన జానీ భాషా పై నరసరావుపేట పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. తనను లైంగికంగా వేధిస్తున్నాడని ఇటీవల జానీబాషాపై కలెక్టరేట్లో పని చేసే మహిళ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈఘటనపై కలెక్టర్ విచారణ చేపట్టారు. ఆరోపణలు నిజమని తేలడంతో ఎస్సీ ఎస్టీ లైంగిక వేధింపుల కేసుల నమోదు చేశారు. ప్రస్తుతం అచ్చంపేట డిప్యూటీ ఎమ్మార్వోగా జానీ బాషా పనిచేస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలోని వన్ టౌన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు వన్ టౌన్ సీఐ విజయ్ చరణ్ ఆదివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీట్ ఉన్నవారు పట్టణంలో ఎక్కడైనా గొడవలు, దౌర్జన్యాలకు పాల్పడితే వారిని పట్టణ బహిష్కరణ చేస్తామని, పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు.

ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో ఆదివారం ఫ్రెండ్స్ షిప్ డే వేడుకలు ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా స్నేహితులు ఒక్కరికొక్కరి ఫ్రెండ్స్‌షిప్ డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఫ్రెండ్స్‌షిప్ డే బ్యాండ్లు కట్టుకుని సరదగా గడిపారు. దూర ప్రాంతాములలో వివిధ ఉద్యోగాలు చేసేవారు తమ స్వగ్రామాలకు వచ్చి తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఆనాటి తీపి జ్ఞాపకములను నెమరువేసుకుని సరదగా గడిపారు. పలు గ్రామాలలో గల ఆలయాలను స్నేహితులు సందర్శించి పూజలు నిర్వహించారు.

నేడు ఆయోధ్య స్వామి ఆరాధన

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని 75 తాళ్లూరులో కొలువైదీరిన అవధూత అయోధ్య స్వామి 19 ఆరాధన మహోత్సవం ఈ నెల 5వ తేదీన అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తాటి కోటేశ్వరమ్మ రామకృష్ణ, ఆధ్యాత్మిక గురువులు స్వతంత్ర భారతి తెలిపారు. సోమవారం తెల్లవారుజామున వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమున డప్పు వాయిద్యాలతో నగర పురవీధుల్లో నగర సంకీర్తన అనంతరం గణపతి పూజతో ప్రారంభించి అయోధ్య స్వామి ఉత్సవవిగ్రహానికి పంచామృత అభిషేకాలు, హోమాలు, భక్తులచే భజన కార్యక్రమం, ఆధ్యాత్మిక గురువులచే సత్సంగాలు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం జరుగుతాయని తెలిపారు. పరిసర ప్రాంతాల నుండి భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఆలయంలో పదహారు రోజుల పండుగ

విశాలాంధ్ర-వినుకొండ : అతి పురాతనమైన కొండమెట్ల వద్ద వేంచేసి యున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవ 16 రోజుల పండుగ వేడుకలను జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుదర్శన హోమ కార్యక్ర మాన్ని మూడు హోమ గుండాలతో సామూహికంగా 12 మంది దంపతులు యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో వసంతోత్సవాన్ని నిర్వహించారు. మేల తాళాలతో స్వామివారి ఉత్సవ మూర్తులతో ఊరేగింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ గౌరవ సేవకులు గంగినేని ఆంజనేయులు అన్నదాన కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో జాజుల మాల్యాద్రి బద్దిక నరసింహారావు, జైవరపు రమేష్, శ్రీనివాస రావు, రమేష్ మహిళా భక్త బృందం బ్రాహ్మణపల్లి అన్నదాన కమిటీ పెద్ద ఎత్తున స్వామివారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యా వ్యాప్తికి కృషి ప్రశంసనీయం

విశాలాంధ్ర-రెంటచింతల: వెనుకబడిన పల్నాట విద్యా వ్యాప్తికి ఎంఎల్ఆర్ సేవాసంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయమని విశ్రాంత ఐఎఎస్ వి చిన్న వీరభద్రుడు అన్నారు. ఆదివారం రెంట చింతలలో జరిగిన 3 వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. మండలంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేసే 30 ఉపాధ్యాయులుల బోధనను వీడియో తీసి 'వారిలో 9 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వటం అభినందనీయమన్నారు. 32 కంప్యూటర్లు వివిధ పాఠశాలలకు అందజేసి సాంకేతిక విద్యావ్యాప్తికి కూడా సేవాసంస్థ ప్రయత్నిస్తుందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రోత్సాహకంగా రూ.15 వేల నగదు, వ్యాసరచన పోటీలలో విజేతలైన బాల బాలికలకు రూ.8 వేల చొప్పు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఐ డాక్టర్ సుధ, ఎస్ఆర్ఐ మధు సూధనరెడ్డి, చిన్నమ్మ, మృత్యుంజయరాజ్, ప్రసాద్, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో అమ్మవారి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండల కేంద్రమైన రొంపిచర్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారి ఆలయంలో ఆదివారం అమ్మవారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అందంగా అలంకరించి విశేష, సహస్ర నామ, కుంకుమార్చన పూజలు, అలంకరణ పూజలు నిర్వహించారు. గ్రామస్థులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి జన్మదిన వేడుకలు నిర్వ హించి జన్మదిన కేక్‌నుకట్ చేశారు. రాత్రి వేళల్లో ఆల యంలో భజనా కార్యక్రమాలు నిర్వహించారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

పల్నాడు జిల్లా, పెదకూరపాడు మండలం, అబ్బరాజు పాలెం గ్రామ కాపురస్తులు యాంపాటి శివారెడ్డి గారి భార్య యాంపాటి కవిత యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా పేరిటికి నా తల్లి అనుముల లీలావతి, నా సోదరి నారు క్రిష్ణ కుమారి ఇరువురూ కలిసి ది.16-6-2020వ తేదీన ఒక దఖలు దస్తావేజును వ్రాయించి క్రోసూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం ద.నెం.1218/ 2020రుగా రిజిష్టరు జరిపించిన దఖలు దస్తావేజు రీత్యా వేల్పూరు గ్రామ డి.నెం.188-ఎ1లో, ఇంటి నెం.8-166-ఎరు గల చ.గ.1500.4లు స్థలము అందలి రేకుల కప్పు గల ఇల్లు గల ఆస్తి నాకు సంక్రమించి ఆ తదాది సమస్త హక్కులతో అనుభవించుచున్నాను. సదరు ఆస్తి ఒరిజినల్ ద.నెం.1218/2020రు ను తీసుకొని ది.22-07-2024వ తేదీన అమరావతి నుండి సత్తెనపల్లికి వెళ్ళు బస్సులో అబ్బరాజుపాలెంకు ప్రయాణించుచుండగా దస్తావేజు ఉంచిన కవరు జారిపడిపోయినది మరియు ఈ రోజు వరకు దొరికియుండలేదు. కావున సదరు ఒరిజినల్ దస్తావేజు దొరికిన వారు పైన తెలిపిన అడ్రస్‌కు లేదా ఈ క్రింది సెల్ నెం. 9959496033కు తెలియజేయగలరు. అట్లు తెలియజేసిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.